సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా .!

తాండూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సరిహద్దు ప్రాంత చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసేందకు పోలీసులు దృష్టి సారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం తాండూరు డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్ తాండూరు సబ్‌డివిజన్ పోలీసు అధికారులతో పాటు కర్ణాటక రాష్ట్రం చించోళి, ముద్దేళ్లి పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కర్ణాటక రాష్ట్రం చించోళి డిఎస్పీ బస్వరాజ్, ముదేళ్లి సీఐ, ఎస్‌ఐలతో పాటు తాండూరు పట్టణ, రూరల్ సీఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబు, ఎస్‌ఐలు వేణుగోపాల్, కాశినాథ్, అరవింద్, విమల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల విధులపై చర్చించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు చెక్ పోస్టుల వద్ద రెండు రాష్ట్రాల పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం ఇతర అక్రమ రవాణ జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఎన్నికలు ప్రశాతంగా, సజావుగా జరిగేలా సమన్వయంతో ముందకు సాగాలన్నారు.

18 ఏళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి : అడిషనల్ కలెక్టర్

కొడంగల్ రూరల్, సెప్టెంబరు 3 (ప్రభాతవార్త): 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 243, 244 పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల్లో 237, 238, 239, 240 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంటుందని, యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్ కుమార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఓటరు నమోదును పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

తాండూరుకు కేఎల్లార్..?

పోటీకి ఒత్తిడి పెంచిన హైకమాండ్
మారనున్న రాజకీయం

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేరు దాదాపు ఖరారు అయినట్లు పార్టీవర్గాల సమాచారం. ఏఐసీసీ సభ్యుడు ఎం.రమేష్ మహారాజ్‌ను ఒప్పించేందుకు పార్టీ అధిష్టానం చొరవ తీసుకున్నట్లు తెలిసింది. గతంలో ఆయన నిజాయితీగా పోటీ నుంచి తప్పుకొన్నా డబ్బులకు అమ్ముడుపోయారనే విపక్ష నేతలు చేసిన ఆరోపణల నేపథ్యంలో రమేష్ మహారాజ్ ఈసారి ఎలాగైనా పోటీ చేయాలని పట్టుపట్టారు. అయితే, ప్రస్తుతం మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో కొత్త అభ్యర్థిని బరిలో దించాలని పార్టీ అధిష్టానం యోచించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది టీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలను ఓడించాలనే దృఢ సంకల్పంతో ఉన్న ఏఐసీసీ, టీపీసీసీ తెలంగాణలో 12 చోట్ల బలమైన అభ్యర్థుల ను బరిలో దించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి అధిష్టానం అండదండలు పుష్కలంగా ఉండటం, ఇటీవల అదే పార్టీకి చెందిన మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి కట్టబెట్టడం, ఎంపీ రంజిత్‌రెడ్డి పెద్దన్న పాత్ర పోషించడం వంటి పరిణామాల వల్ల బలమైన అభ్యర్థులను బరిలో దించేందుకు కాంగ్రెస్ నిర్ణయించింది. మేడ్చల్ ఎమ్మెల్యేగా పనిచేసిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గతంలో జనరల్‌గా ఉన్న చేవెళ్ల సెగ్మెంట్ నుంచి ఇంద్రారెడ్డి, సబితారెడ్డిపై పోటీ చేశారు. అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆదరణ పొందిన కేఎల్లార్ ఈసారి చేవెళ్ల పార్లమెంటు స్థానానికి ఎంపీగా పోటీ చేయాలని ఆసక్తి కనబరిచారు. అయితే, అధిష్టానం మాత్రం తాండూరు లేదా మహేశ్వరం నుంచి పోటీ చేయించాలని కేఎల్లార్‌ను ఆదేశించింది. మహేశ్వరంలో స్థానిక అభ్యర్థిని బరిలో దించి తాండూరు నుంచి కేఎల్లార్‌ను పోటీ చేయించాలని మరో వాదనలు తెరపైకి వచ్చాయి. దాంతో కేఎల్లార్ ఇప్పటికే నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక నేతలతో చర్చించినట్లు సమాచారం. అంతేకాకుండా రమేష్ మహారాజ్‌పై అధికారపక్షం నేతలు వేసిన మరకలను తుడిచి వేయాలని కేఎల్లార్ నిర్ణయించారని తెలిసింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయిన రమేష్ 2014, 2018 ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొన్నారు. అయినప్పటికీ ఆయన పార్టీని వీడకుండా అడపా దడపా కార్యక్రమాలు చేపడుతున్నారు. రమేష్ వెన్నంటి ఉన్న నాయకులు కూడా ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. వారిలో చాలామంది కేఎల్లార్ వైపు మొగ్గు చూపిస్తున్నారు. అయితే, ముక్కుసూటి వ్యక్తిత్వం గల కేఎల్లార్ పలు అంశాలపై నిర్మోహమాటంగా మాట్లాడుతారు. డబుల్‌గేమ్ ఆడే నేతల పట్ల ఆయన తనదైన శైలిలో చురకలు అంటించారని తెలిసింది. తాను తాండూరు నుంచి బరిలో నిలిస్తే పార్టీ నేతలు బీఆర్ఎస్‌తో లోపాయికారిగా వ్యవహరించకూడదని స్పష్టం చేశారని సమాచారం. తాండూరు రాజకీయ పరిస్థితులను ఒక్కసారి పరిశీలించినట్లయితే.. ఎం.చెన్నారెడ్డి, ఎం.మాణిక్‌రావు (3సార్లు), ఎం.చంద్రశేఖర్ (2సార్లు), ఎం.నారాయణరావు (ఒక దఫా), పైలెట్ రోహిత్‌రెడ్డి (ఒక దఫా) కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందారు. ఈ లెక్కన 8 సార్లు తాండూరులో కాంగ్రెస్ జెండాపై ఎమ్మెల్యేలు గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ నుంచి పీ.మహేందర్‌రెడ్డి 3సార్లు, ఒక దఫా టీఆర్ఎస్ నుంచి విజయం సాధించారు. ఈ గణాంకాలు పరిశీలించినట్లయితే కాంగ్రెస్ పార్టీ ఎక్కువసార్లు విజయావకాశాలు దక్కించుకోగా ప్రాంతీయ పార్టీలు నాలుగుసార్లు గెలుపొందాయి. తాండూరులో ముదిరాజ్, ముస్లీం, లింగాయత్ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వీరితో పాటు ఎస్సీ, ఎస్టీ ఓటర్లు గెలుపోటములను శాసిస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

ఉప్పరిపల్లిలో టెన్షన్..టెన్షన్

ప్రభుత్వ భూమిలో స్థానికేతరుల గుడిసెలు
గ్రామస్థులు అడ్డుకునే యత్నం
తొలగిస్తామని తహసీల్దార్ వెల్లడి

శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :
ఉప్పరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో స్థానికేతరులు విచ్చేసి రాత్రికిరాత్రే ఆ భూమిని కబ్జాలు చేస్తూ గుడిసెలు వేయటంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. అయితే ఆదివారం ఉదయం ఈ విషయాన్ని తెలుసుకున్న మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామస్థులు విచ్చేసి ఉప్పరిపల్లి గ్రామంలోని పేదలకు ఇళ్ల పట్టాలు ఈ ప్రభుత్వ భూమిలోనే సర్వే నెంబరు 837,838లో ఇళ్లపట్టాలు గతంలో ప్రభుత్వం ఇచ్చిందని, కొన్ని కారణాల వల్ల ఇళ్లనిర్మాణం జరగలేదని అన్నారు. ఈ ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన భూమిలోనే స్థానికేతరులు నగరం నుంచి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తోపుడు బండ్ల సంఘాల వారం పేదలం అంటూ మాకు ఇళ్లస్థలాలు ఇచ్చారని గుడిసెలు వేసుకుంటున్నామని అనటంతో ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని అడ్డుకునే యత్నం చేశారు. అయితే స్థానికులపై స్థానికేతరులు వాగ్వివాదాలకు దాడులకు దిగారన్నారు. సమాచారం అందుకుని విచ్చేసిన శామీర్‌పేట పోలీసులు రంగంలోకి దిగారు. ఎట్టకేలకు పోలీసుల జోక్యంతో కొన్ని గంటల పాటు ప్రశాంత వాతావరణం నెలకొన్నప్పటికీ, మళ్లీ స్థానికేతరులు గుడిసెలు వేసే ప్రక్రియ కొనసాగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉప్పరిపల్లి గ్రామాల పేదలు ఇళ్లపట్టాలు ఉన్న వారు గుడిసెలు వేసుకున్నా, నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ అధికారులు విచ్చేసి గతంలో అడ్డుకున్నారని,ఆ వెంటనే రెండు గంటల్లోనే తమను ఖాళీ చేయించారని స్థానికులు అన్నారు. అదే స్థానికేతరులు శనివారం అర్ధరాత్రి సమయంలో విచ్చేసి తెల్లవారు జాము వరకు ఆదివారం మధ్యాహ్నం వరకు కూడ ప్రభుత్వ భూమిని కబ్జాలు చేసినా, అక్రమంగ గుడిసెలు వేసినా అధికారులు స్పందించరా అంటూ ఉప్పరిపల్లి గ్రామవాసులు రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వం స్థానిక పేదలకు ఇళ్లస్థలాలకు పట్టాలు ఇచ్చిన భూమిలో స్థానికేతరులు వచ్చి గుడిసెలు వేసుకుంటే కబ్జాలు చేస్తే రెవెన్యూ అధికారులు ఎందుకు అడ్డుకోవటం లేదని, కబ్జాలు చేస్తున్నా ఎందుకు పట్టించుకోవటం లేదని ఉప్పరిపల్లి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం సమాచారం అందుకున్న రెవెన్యూ సంబంధిత అధికారులు గిర్దావర్ విచ్చేసి పరిస్థితిని తెలుసుకుని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేశారని గుర్తించి తహసీల్దార్‌కు సమాచారం అందించగ వెంటనే వాటిని తొలగించటానికి పోలీసు బందోబస్తు కోసం శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్‌కు, ఎసిపికి, డిసిపికి, అదనపు కలెక్టర్‌కు, కలెక్టర్‌కు రిపోర్టు చేయటం జరిగిందని శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఉప్పరిపల్లి గ్రామ పరిధిలో ఈ గుడిసెలు వేసిన భూమి ప్రభుత్వ భూమి అని ఆ భూమిని కాపాడుతామని, కబ్జాలు చేస్తే సహించేది లేదని, ఈ విషయంలో ఉప్పరిపల్లి గ్రామస్థులు కూడ సంయమనం పాటించాలని ప్రభుత్వ భూమిని కాపాడే బాధ్యత రెవెన్యూ అధికారులదని, మా బాధ్యత అని అన్నారు. పోలీసు బందోబస్తుతో ఆ కబ్జాలను,గుడిసెలను తొలగించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండ స్థానికేతరులకు ఇళ్లస్థలాలు ఎలా ఇస్తారని కబ్జాలు చేస్తున్నార న్నారు. స్థానికులు ఏళ్ల తరబడిగ ఈ భూములను కాపాడుతూ వస్తున్నామని, పొజిషన్ చూపాలని పోరాటాలు చేశామని, కోర్టుకు కూడ వెళ్లామని అన్నారు. గుడిసెలు వేయకుండ,కబ్జాలు చేయకుండ అడ్డుకోవటానికి వెళ్లితే స్థానికేతరులు కర్రలతో దాడులు చేశారని ఉప్పరిపల్లి గ్రామస్థులు ఆరోపించారు. మేడ్చల్ ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి స్పందించి స్థానికులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ స్థలాల్లోనే గతంలో స్థానికులకు ఇళ్లపట్టాలు ప్రభుత్వం ఇచ్చిందని దీనిలో స్థానికేతరులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి రాత్రికి,రాత్రే విచ్చేసి గుడిసెలు వేయటాన్ని అడ్డుకునే ప్రయత్నం స్థానికులుగ చేశామన్నారు. దీంతో స్థానికులకు, స్థానికేతరుల మధ్య వాగ్వివాదం, పరస్పర దాడులు జరగటంతో ఉద్రిక్తత పరిస్థితి చోటుచేసుకుంది. స్థానికులకు న్యాయం చేయాలని, గుడిసెలను, కబ్జాలను తొలగించాలని రెవెన్యూ అధికారులను, పోలీసులను ఉప్పరిపల్లి గ్రామస్థులు కోరారు.

కబ్జాలను తొలగించాలంటూ రాజీవ్‌రహదారిపై కొంత సేపు ఉప్పరిపల్లి గ్రామస్థుల రాస్తారోకో..

ఉప్పరిపల్లి గ్రామ ప్రభుత్వ భూములను కాపాడాలంటూ రాజీవ్‌ర హదారిపై ఆదివారం సాయంత్రం స్థానికులు కొంతసేపు రాస్తారోకో చేశారు. పోలీసుల జోక్యంతో వారు రాస్తారోకో నుంచి విరమించి కబ్జాలను వెంటనే తొలగించాలంటూ వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తున్నా పట్టించుకోరా..? చర్యలు చేపట్టాలి..బిజెవైఎం

శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లిలో స్థానికేతరులు విచ్చేసి ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవటం దారుణమని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్ విమర్శించారు. నాడు దేవరయాంజాల్‌లో కబ్జాలు చేసి గుడిసెలు వేశారు.. నేడు ఉప్పరిపల్లిలో కబ్జాలు చేసి గుడిసెలు వేస్తున్నారని రెవెన్యూ అధికారులు స్పందించరా అంటూ ప్రశ్నించారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ఇళ్లస్థలాలను ఇవ్వాలని, కబ్జాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి స్పందించకుంటే, చర్యలు తీసుకోకుంటే మాత్రం స్థానికేతరులను కబ్జాలను ప్రోత్సహిస్తున్నట్లు అర్థం అవుతుందని రవీందర్‌గౌడ్ స్పష్టం చేశారు. ఉప్పరిపల్లిలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నా ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేయటం దారుణమని వెంటనే కబ్జాలను తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఉప్పరిపల్లిలోని ప్రభుత్వ భూమిలో స్థానికేతరులు కబ్జాలు చేసి గుడిసెలు వేసుకున్న దృశ్యం

భూమిలో కబ్జాలపై ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్న దృశ్యం

రాజకీయ పార్టీల ముసుగులో అక్రమ దందాలు

అందినకాడికి దోచుకుంటున్న సర్పంచ్‌లు

మహేశ్వరం సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త) మహేశ్వరం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు స్థానిక సమస్యలను పక్కన పెట్టి కొంతమంది నాయకులు కేవలం తమ పదవులు తమ రాజకీయ ఉనికికోసమే పని చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా మహేశ్వరం నియోజక వర్గలంలోని మండలాలు, మున్సిపాల్టీలు వారిగా రాజకీయ నాయకుల తీరు తెన్నలను పరిశీలిస్తే ఆశక్తికర సంఘటనలు కనిపిస్తాయి.నియోజకవర్గంలో ప్రధానంగా మూడు నాలుగు రాజకీయ పార్టీలు తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో అధికార బిఆర్ఎస్, కాంగ్రేస్, బిజెపి, బిఎస్పి, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తమ రాజకీయ ప్రభాల్యాన్ని నిలబెట్టుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికంగా రియల్ వ్యాపారం మీదనే అత్యధిక శాతం మంది రాజకీయ నాయకులు అదారపడి జీవన సాగిస్తున్నారనే అరోపణలు అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామాలు, మండలాలు, మున్సిపాల్టీలల్లోని ప్రధాన పార్టీల నాయకులు తమ పదవులు కాపాడుకోవడానికి స్థానికంగా యువకులకు నాయనో భయనో ఆశచూపిస్తు ఆయా పార్టీల అది నాయకత్వం ముందు హల్ చల్ చేయడంతో పాటు స్థానికంగ తమకు పెద్ద పలుకుబడి ఉందనే సీన్ క్రియెట్ చేస్తు హల్‌చల్ చేస్తున్నా రాజకీయ నాయకులు ఈ మధ్య కాలంలో అధిక మవుతున్నారు.ఈ ప్రాంతంలో అధిక మొత్తంలో రియల్ వ్యాపారం భూ సెటిల్ మెంట్లు చేయడంలో కొంత కీలక భూమికి వహిస్తున్నారు.ఈ సెటిల్ మెంట్లు చేసే వారిలో అధికంగా బిఆర్ఎస్,బిజెపి పార్టీతోపాటుకాంగ్రేస్ పార్టీలో ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని ఆయా పార్టీల నాయకులే బహిరంగంగా విమర్శలు, ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో గిరిజన తండాల్లో కొంతమంది భూములు కొంటున్నామంటు తప్పుడు అగ్రిమెంట్లు చేసుకోవడం ప్రజలను మోసం చేయడం వంటి సంఘటనలు మహేశ్వరం కందుకూర్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా వచ్చాయి. అనేక మంది దగ్గర భూములు అమ్ముతున్నామని కోట్లాది రూపాయాలు తీసుకోని ఆ భూములు ఇవ్వకుండా ఎదోకుంటి సాకులు చెప్పి కాలం గడుపుతున్నా రాజకీయనాయకులు అధిక మవుతున్నారు. కొంతమంది సర్పంచ్‌లు రాజకీయ నాయకుల అవినీతి అక్రమాలపై సాక్షాత్తు పోలీసులకు కూడా పిర్యాదులు చేసిన సంఘటనలు సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఉన్నాయి. ఇలా జరుగుతున్నా ఆయా పార్టీల రాజకీయ నాయకులు అవినీతి పరులను కనీసం చక్కదిద్దడం కూడా కనిపించడం లేదు.మహేశ్వరం నియోజకర్గంలో రియల్ వ్యాపారం జోరందుకోవడంలో ఈ ప్రాంతంలో భూములు పాట్లు కొనడానికి అత్యదిక శాతం మంది పెట్టు బడులు పెట్టడానికి ఈ ప్రాంతానికి వస్తున్నారు. అయితే ఇక్కడి రాజకీయ నాయకులు కొంతమంది సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, రాజకీయ పార్టీల నాయకులు వారి దగ్గర భారీగా డబ్బులు తీసుకోవడం,వారు చెప్పినట్టు వినక పోతే నానా ఇబ్బందులకు గురిచేయడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కోట్లాది రూపాయాలు అడ్వాన్సుగా తీసుకోవడం భూములు ఇవ్వక పోవడం వంటి సంఘటనలు మహేశ్వరం కందుకూర్ మండలాల్లో అనేక మున్నాయి. కొంతమంది సర్పంచ్‌లు తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిరోజు అమాయక యువకులకు మధ్యహ్నం బోజనం, సాయంత్రం మందు విందువంటివి ఏర్పాటు చేయడం పట్ల ఆయా కుటుంభాల్లో ఆర్థిక సమస్యలు చోటు చేసుకోవడంతో పాటు ఆయా కుటుంభాల పోషణలో బార్యభర్తల మధ్యన గోడవలు రావడంవంటివి జరుగుతూ కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో మహేశ్వరం,కందుకూర్ మండలాల్లో ప్రస్తుత సర్పంచ్‌లు, సర్పంచ్‌లుగా పోటి చేసే వ్యక్తులు పోటా పోటిగా విందులు వినోదాలతో హల్ చల్ చేస్తు ప్రజలను తాగుబోతులుగా మారుస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇంత పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధుల పై కొంత మంది సర్పంచ్‌లపై ఆయా పార్టీల నాయకులు నిఘా వేయకపోతే మును ముందు ప్రధాన పార్టీల నాయకులకు వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదంటు విమర్శలు వెల్లువె త్తుతున్నాయి.కొంతమంది నాయకులు ప్రతి రోజు చేస్తున్న కార్యక్రమాలను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలాంటి నాయకులకు స్థానిక గ్రామ పంచాయతీ.లోకల్ బాడీ ఎన్నికల్లో తగిన బుద్దిచెప్పాలని మేదావులు విద్యావంతులు కోరుతున్నారు. ఇకనైన ప్రధాన పార్టీల నాయకులు అధిష్టానం అలాంటి ఆరోపణలు వస్తున్న వ్యక్తులను కొంత దూరం ఉంచితే భాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలోపనిచేసి పోయిన సిఐల కు కొంమంది రాజకీయ నాయకులు కొంతమంది సర్పంచ్‌లపై భూ అక్రమాలపై అనేక పిర్యాధులు వచ్చాయి.

మంత్రి నిరంజన్‌రెడ్డికి ఘన స్వాగతం

షాద్‌నగర్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అమెరికా పర్యాటనలో భాగంగా ఇల్లినాయిస్ రాష్ట్రం డికెటర్ నగరంలో ఫార్మ్ ప్రోగ్రెస్ షోకు హాజరై అక్కడ ప్రపంచ దేశాల వ్యవసాయ విధివిధానాలు తెలుసుకొ పర్యాటన దిగ్విజయంగా ముగించుకొని తిరిగి స్వరాష్ట్రానికి తిరిగి రావడంతో ఆదివారం రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజావరప్రసాద్, కార్మిక నేత పినపాక ప్రభాకర్‌లు మంత్రికి ఘన స్వాగతం పలికారు. తెల్లవారుజామున శంషాబాద్ విమనాశ్రయానికి చేరుకోవడంతో అక్కడి చేరుకొని మంత్రికి పుష్పగుచ్ఛం శాలువలతో సన్మానించి స్వాగతం పలుకుతూ శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమెరికా పర్యాటనలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఆధునిక వ్యవసాయ పనిముట్లు, పశుసంపద, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సేంద్రీయ వ్యవసాయం, హార్టికల్చర్, వ్యవసాయ విద్య వంటి అనేక విషయాలను పరిశీలించినట్లు మంత్రి వివరించారని వారు పేర్కొనానన్నరు. అత్యధునిక వ్యవసాయ పద్ధతులను మన భారతీయ వ్యవసాయంతో పోలిస్తే కొంత భిన్నంగా ఉన్నాని మంత్రి పేర్కొన్నారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాజావరప్రసాద్, కార్మిక నేత పినపాక ప్రభాకర్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త :
కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తాలో పునర్నిర్మించిన కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....అమ్మవారి ఆశీస్సులతో భక్తులంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, అష్టమంగళ దర్శనం, పండిత సత్కారం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ధర్మకర్త కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు 3రోజుల పాటు అన్నదానం చేశారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ధర్మకర్త శ్రీనివాస్ అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు. ఈపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ ఈట గణేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యాదేవేందర్,వైస్ డోలి రవీం దర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు మహేష్‌గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్, దుర్గయ్య, శేఖర్, ప్రమోద్‌గౌడ్, గోపి, ప్రకాష్‌గౌడ్, హరీష్‌గౌడ్, సునీల్‌శర్మ తదితరులు ఉన్నారు.

ఓటరుగా నమోదు తప్పనిసరి : అదనపు కలెక్టర్

కొత్తగా ఓటరు నమోదుపై వివరాలు అడుగుతున్న జిల్లా అదనపు కలెక్టర్

కొడంగల్,సెప్టెంబర్ 3ప్రభాతవార్త : 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు.ఆదివారం స్పెషల్ ఓటర్ క్యాంప్ డే సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.అనంతరం బూతు లెవల్ ఆఫీసర్స్‌తో మాట్లాడుతు ఫామ్-6,ఫామ్-7,ఫామ్-8కు సంభందించిన ధరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు 01.01.2023 నుంచి అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ బి.విజయ్‌కుమార్,ఆర్ఐ రాఘువేందర్‌లతో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సమాజంలో అసమానతలు తొలగాలి

పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యాంగపీఠిక పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు కృషి చేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 125 వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ దేశప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, రిజర్వేషన్లు అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారానే సాధ్యమైందన్నారు. సమాజంలో నేటిక

ఎల్లప్పుడూ గణపతి ఆశీస్సులు ఉండాలి

సంకట హర చతుర్థి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ ఛైర్మన్ శ్రీగణేష్

బేగంపేట సెప్టెంబరు 3,ప్రభాతవార్త : సంకష్ట హర చతుర్థి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలోని ఖార్ఖానా లోని శ్రీగణపతి దేవాలయంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఛైర్మన్ శ్రీగణేష్ ముఖ్య అతిధిగా పాల్గొని భక్తులకు అన్నదానం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లప్పుడూ గణపతి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వహకులు శ్రీగణేష్ తో పూజలు నిర్వ హింపజేసారు. అనంతరం ఆయన్ను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రదీప్, యోగా,నిఖిల్,విక్రమ్,అనిల్,విష్ణు,భిక్షపతి పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పూజలు

దుండిగల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ అదివారం నిర్వహిం చిన శ్రీరాజరాజేశ్వరి, పోచమ్మ అమ్మవార్ల జాతరకు ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దుండిగల్ వాసులంతా కలిసికట్టుగా ఉండి ఆలయాలు నిర్మించడం గొప్ప విషయమన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత సమకూరుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషిం చారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, ప్రజాప్రతిని ధులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గంగపుత్రులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి: ఆదం సంతోష్

తుకారాంగేట్ గంగపుత్ర సంఘం నిర్వహించిన తెపోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత ఆదం సంతోష్ తదితరులు

అడ్డగుట్ట,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: గంగపుత్ర కులస్థులు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో అభివృద్ధి చెందాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. తుకారాంగేట్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగపుత్ర తెపోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నేతలు కైరం కొండ యాదగిరి, రామానుజం, నర్సింహా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగులో అనువాదకులు పెరగాల్సిన అవసరముంది

తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్

ఎలనాగ పుసకతకాలను ఆవిష్కరిస్తున్న గౌరీశంకర్, వేణుగోపాల్, నరసింహారెడ్డి తదితర అతిథులు

రవీంద్రభారతి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : నేటి సమాజంలో తెలుగు నుండి ఆంగ్లంలోకి రచనలను అనువదించే, అలాగే ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించే వారుంటారని, కానీ రచయిత ఎలనాగ రెండువైపున నుండి అనువాదం చేసే గొప్ప భాషల పటుత్వమున్న సమర్థవంతుడన్న తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, తెలుగు సాహిత్యంలో అద్భుతమైనటు వంటి సాహిత్య సృష్టి జరుగుతుందని, శతాబ్దాల నుండి వచ్చిన సాహిత్యాన్ని ఇతర ప్రచార భాషల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరమున్నా 10కిమించి తగినంతమంది అనువాదకులు తెలుగులో లేకపోవడం దురదుష్టకరమని, అన్ని భాషల్లో వందకుపైగా ఉన్నారని, తెలుగులో కూడా అంతమందిని తయారుచేయాల్సిన బాధ్యత ఎలనాగ వంటివారిమీదే ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాం స్కృతికశాఖ, రాగకృతి ప్రచురణలు సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖకవి డా. అమ్మంగి వేణుగోపాల్ సభాధ్యక్షతన జరిగిన ఎలనాగ రచించిన పుస్తకాల ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలూరు గౌరీశంకర్ హాజరయ్యారు.

రక్తదాతలు ప్రాణదాతలు : డా.ఎస్.మల్లారెడ్డి

నిజాంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని నందనవనం కాలనీలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరానికి స్థానిక యువత నుండి విశేష స్పందన లభించింది. ఈకార్య క్రమానికి బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి హాజరై దాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఇచ్చే రక్తదానం వలన మనకి ఆరోగ్యం, ఇంకొకరికి ప్రాణ దానం అవుతుందన్నారు. రక్తం కొనాల్సిన అవసరం లేకుం డా, రాకుండా ఉండేలా ప్రజలందరూ పెద్ద ఎత్తున రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తాన్ని వ్యాపారం చేయకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డా.కె.శర్మ, నిర్వాహకులు అజయ్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రఘురెడ్డి, రమేశ్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్‌దే

ఎమ్మెల్యే వివేకానంద్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ప్రగతియాత్ర 104వ రోజులో భాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని వివిధ కాలనీలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈసందర్భంగా క్రాంతినగర్‌కాల నీలో రూ,47.50లక్షలతో సిసి రోడ్డు, పార్కులో రూ,20లక్షలతో పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, రూ,80లక్షలతో భూగర్భడ్రైనేజీ, కెఆర్‌సిఆర్‌కాలనీలో రూ,24లక్షలతో సెంట్రల్ లైటింగ్, రూ,40లక్షలతో భూగర్భడ్రైనేజీ, బొంగులకుంట పార్కులో రూ,71లక్షలతో అభివృద్ధి, ప్రణీత్‌ప్రణవ్ అంటి లీయా నుండి మొండికుంట వరకు రూ,75లక్షల వ్యయంతో చేపట్టే స్టోరోమ్‌వాటర్ లైన్, దయ్యాలకుంట పార్కులో రూ,1కోటి అభివృద్ధి, రెయిన్‌బోకాలనీలో రూ,12లక్షలతో సిసిరోడ్డు, బ్లాక్‌డైమండ్ లేఅవుట్‌లో రూ,50లక్షలతో చేపట్టనున్న భూగర్భడ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట నగర పాలక సంస్థను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలారెడ్డి, కమీషనర్ రామక్రిష్ణ, కార్పొరేటర్లు విజయలక్ష్మీ, మేకల వెంకటేశ్, ఆగం రాజు, కొలన్ వీరేందర్‌రెడ్డి, బాలాజీనాయక్, సుజాత, సురేష్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సలీం, వీరేశం, సీనియర్ నాయకులు జగన్, సునీల్‌రెడ్డి, సతీష్, దశరథ్, పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ పాషా కుటుంబానికి 25 లక్షలు చెల్లించాలి

సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:హైదర్‌గూడ చౌరస్తాలో శనివారం చెట్టుకూలిన ప్రమాదంలో చనిపోయిన ఆటో డ్రైవర్ మహ్మద్ గౌస్‌పాషా కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పలు ఆటో సంఘాలు డిమాండ్ చేశాయి. అసలే ఆటో డ్రైవర్లు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ ప్రమాదంలో అక్కడికక్కడ మృతి చెందడం దురదృష్టకరమని, ఇందుకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని తెలంగాణ ఆటో రిక్షా డైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, ఆమ్ ఆద్మీ పార్టీ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష మల్లేష్, అఖిల భారత అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ ఆటో సెక్టార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.దయానంద్ వేర్వేరు ప్రకటనల్లో ఆరోపించారు. కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవించే ఆటో డ్రైవర్ పాషా హైదర్‌గూడ నుంచి బషీర్‌బాగ్ వైపు వెళుతుండగా సిగ్నిల్స్ పడటంతో ఆటోను నిలిపివేయడం జరిగిందని, అప్పుడే ఒక్కసారిగా ఫుట్‌పాత్‌పైన ఉన్న మహావృక్షం కూలి ఆటోపైన పడిందని, దీంతో తీవ్రమైన గాయాలకు గురైన పాషా అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వైద్యశిబిరంలో పాల్గొన్న తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

తార్నాక, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : తార్నాక ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉమెన్స్ వింగ్ ఆఫ్ స్మాట్రా ఆధ్వర్యంలో ఆర్‌బిఎల్ బ్యాంక్ సౌజన్యంతో ఆదివారం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో నిర్వ హించిన ఉచిత వైద్యశిబిరానికి స్థానికుల నుంచి మంచిస్పందన వచ్చింది. సాధారణ వైద్య సేవల తో పాటు గైనిక్, డెంటల్, షుగర్,థైరాయిడ్,బీపీ, ఈసీజీ వంటి సేలను వైద్యులు అందజేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వందలాది మంది వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ వింగ్ ఆఫ్ స్మాట్రా టి.ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా. మెహన్‌రావు, స్మాట్రా ప్రధాన కార్యదర్శి ఒంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. మెడికోవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బీపీ, సుగర్, ఈసీజీ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో డా.రాజేష్ సుక్లా, డా.శిరీషారెడ్డి, నర్సింగ్ స్టాఫ్ మౌనిక, సంగీత, సునిల్‌కుమార్,శశిధర్‌తో పాటు ఆర్‌బీఎల్ హెడ్ రాంమోహన్ నాయుడు, బ్రాంచ్ మేనేజర్ మహేందర్ అన్నం సిబ్బంది అనిల్ దాకా,మార్టిన్ పాల్గొన్నారు.

ఓటరు లిస్ట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ఓటరు జాబితాలో ఓటర్ల పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఓటరు పరిక్షించుకోవాలని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పద్మారావునగర్ పార్కువద్ద గల పార్టీ కార్యాలయం వద్ద బూత్ కమిటీని నియమించారు. ఓటరు జాబితాను అందుబాటులో పెట్టారు. పద్మా రావునగర్‌లోని బూత్‌లకు ఇంచార్జిలను నియమిం చారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ గౌడ్ మాట్లా డుతూ ఓటరు లిస్ట్‌లో పేర్లు లేనివారు తప్పకుండా తమతమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, శ్రీకాం త్ రెడ్డి, వెంకటరమణ, లంబుశ్రీను, మహేందర్ గౌడ్, కొత్తూరు వెంకటేష్ సురేష్, ముక్కశ్రీను, శ్రీరాములు, అమృతమ్మ, దుర్గ, అనిత రెడ్డి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన కార్పోరేటర్

పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆదివారం డివిజన్‌లోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి అక్కడ ఉన్న బిఎల్‌ఓలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. చాలా బూతుల్లో బిఎల్‌ఓలు లేరని తెలుసుకుని ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మహేష్, మల్లేష్, పూజ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి

కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి కన్వీనర్ పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ తమ పేరును ఓటర్ లిస్ట్‌లో నమోదు చేసుకోవాలని టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి కన్వీనర్ పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం లోని పోలింగ్ కేంద్రాలలో ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించారు.

10 నుంచి ఆత్మహత్యల నివారణలపై అవగాహన సదస్సులు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్

సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్స వాన్ని పుర స్కరించుకుని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 'ఆత్మహత్యల నివారణపై అవగాహన' సదస్సులు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ తెలిపారు. జిల్లాల వారిగా ఈ సదస్సులు జరుగుతాయని సమాజంలో ఖచ్చితంగా జీవితం పట్ల ఆశను కల్పిస్తాయని, జీవిస్తూ మీలక్ష్యాలను సాధించుకోవడానికి మీ సమయాన్ని కేటాయించుకో వాలని సూచించారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కమిటి సమావేశం లో ఆయన మాట్లాడారు. మనం నిత్యం ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్యలు జరుగుతు న్నట్లు వింటున్నామని, చదువుతున్నామని విచారం వ్యక్తం చేశారు. మానసిక దృఢత్వం, స్వీయ నియంత్రణలతో ప్రతి ఒక్కరూ జీవితాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అర్థంతరంగా అందమైన జీవితాన్ని ముగించుకోవద్దని ఆయన సూచించారు. ఈ సమా వేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సిఎస్ క్రిష్ణ, సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శ్రీపూజ, కార్యదర్శి ఎ.సుధాకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శివరామప్రసాద్, వైదేహి, రేణుక లింగాల తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా

ఎమ్మెల్యే మురాగోపాల్

ప్రసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ప్రజా సమస్య ల పరిష్కారమే ధ్యేయంగా సమస్యలను పరిష్కరిస్తు న్నామని ముషీరాబాద్ ఎమ్మె ల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి హౌజింగ్ బోర్డు క్వార్టర్స్ హెచ్ఐజి-2, బ్లాక్3 వాసుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా పాల్గొని అపార్ట్‌మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపార్ట్‌మెంట్ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నిటిని ప్రణాళికా బద్దంగా పరిష్కరిస్తానని, డ్రైనేజీ సమస్య, ట్రీ కటింగ్, అక్రమ పార్కింగ్ సమస్యలను ప్రస్తావించారని, వెంటనే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నాయకులు మనోహర్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు వెంకటకృష్ణ(బబ్లూ), రమేశ్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రావులపాటిమోజెస్, దామోదర్‌రెడ్డి, న్యాయవాది రామచంద్రారెడ్డి, ఆనంద్, ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాల్లో మహిళలు పోటి

జై మహాభారత్ పార్టీ అధినేత శ్రీఅనంతవిష్ణు ప్రకటన

సైఫాబాద్, సెప్టెంబరు, ప్రభాతవార్త: జై మహాభారత్ పార్టీ వచ్చే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలలో మహిళా అభ్యర్థులతో ఎన్నికల భరిలోకి దిగుతుందని ఆ పార్టీ ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వారిలో ఒకటిన్నర కోటి మంది మహిళా ఓటర్లు ఉన్నారని వారిలో 40 లక్షల మంది మహిళలు జై మహాభారత్ పార్టీలో సభ్యులుగా చేరారని ఈ నెల 15వ తేదీలోగా మరో కోటి 20 మంది మహిళ ఓటర్లు సభ్యులుగా, పురుషులు మరో 50 లక్షలకుపైగా చేరే అవకాశం ఉందని పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భగవాన్ శ్రీఅనంతవిష్ణు తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీకి 60 లక్షల మంది ఓట్లు వేస్తే 60 సీట్లు వస్తాయని, తాము అధికారంలోకి రాగానే మహిళలందరికి ఒక్కొక్కరికి 200 గజాల స్థలం ఉచితంగా పంపిణి చేస్తామని, సంపూర్ణ మద్యాపాన నిషేదాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ నెల 19న మహిళ శక్తి పేరిటి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కోసం శాంతియుత దీక్ష

దీక్షలో ఉద్యమకారులు

అల్వాల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ఉద్యమకారులు కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమకారులు శాంతియుత దీక్షను చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలులో ఉద్యమకారులు ఆదివారం దీక్షలు చేశారు. మల్కాజిగిరి మెడ్చెల్ జిల్లాకు సంబంధించిన దీక్ష అల్వాల్ జెఎసి ప్రాంగణంలో జరిగింది. దీక్షకు ముఖ్య అతిథిగా ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్‌తో పాటుగా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ఇతరులు దీక్షలో పాలు పంచుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఉద్యమకారుల సంక్షేమం కోసం మానిఫెస్టోలులో సంక్షేమ బోర్డు ఏర్పాటును చేర్చాలని చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలులో అమలు చేస్తున్నా పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్సీ బిజెపి సీనియర్ నేత రామచంద్రరావు మాట్లాడుతు ఉద్యమకారులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. నిమ్మరసం ఇచ్చి ఆయన దీక్షను విరమించప చేశారు. అంతకు ముందు ఉద్యమకారులు ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్, రవి, ఓంకార్, బొట్టు ప్రభాకర్, గడ్డం భాస్కర్, విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

యూజిడి నిర్మాణ పనుల పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న కార్పోరేటర్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : 124 డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో పదహారు లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆదివారం వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతితో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలో జన నివాసాలు పెటిరి డ్రైనేజీ వ్యవస్థ సరిపోకపోవడంతో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలతో త్వరితగతి న పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్ యా దవ్, శివరాజ్‌గౌడ్, రాజిరెడ్డి, ఉమేష్, నరేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరొకరికి గాయాలు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదం లో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని రాంనగర్‌కు చెందిన శివ (25),తిరుమలగిరి ప్రాంతానికి చెందిన మహేష్ (27) ఆదివారం ద్విచక్ర వాహనంపై పివి ఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణం చేస్తున్నారు.పిడిపి వద్ద వీరు ప్రయాణం చేస్తున్న వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది.ఈ సంఘటనలో వాహనాన్ని నడుపుతున్న మహేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి.ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న శివ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.ఈ కేసును రాజేం ద్రనగర్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

రామారావునగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

మందులు పంపిణీ చేస్తున్న ప్రేమ్ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ప్రధాని 9ఏళ్ళ విజయవంతమైన సుపరిపాలన సం దర్భంగా ఆదివారం అల్లాపూర్ డివిజన్ రామారావునగర్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరి గింది. ఈ వైద్య శిబిరం నందు అనేక ఆరోగ్య పరీక్షలు వారికి కావలసిన ఉచిత మందులు, కంటి, ఇఎన్‌టి పరీ క్షల ప్రజలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, శ్రీనివాస్, విజయ్, భాను తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఆదివారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి ధన్యవాదాలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. డ్రాలో పట్టాలు పొందిన లబ్ధిదారులకి శనివారం ఈ మేరకు ప్రభు త్వం పట్టాలు ఇచ్చిన విషయం తెల్సిందే. పట్టాలు తీసుకొన్న బంజారాహిల్స్ డివిజన్ లబ్ధిదారులు మేయర్ క్యాంప్ కార్యాలయంలో గద్వాల విజయలక్ష్మిని కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టాలను చూపి మురిసిపోయారు.

జమిలి ఎన్నికలను వ్యతిరేకించిన లోక్‌దళ్ పార్టీ

సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని, జమిలి ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలోని ఆనేక పార్టీలు, రాష్ట్రాలు జమిలి ఎన్నికలపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జమిలి విధానంతో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి ఆటకం ఏర్పడుతుందని, అధ్యక్ష తరహా ఎన్ని కల కోసం బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు.

మంత్రి మహేందర్ రెడ్డి మర్రి ఉన్నత పదవులు అధిరోహించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

మంత్రి పట్నం మహేందర్ రెడ్డిని సన్మానిస్తున్న బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: భూగర్భ, వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్ రెడ్డి మరిన్ని ఉన్న పదవులు అధిరోహించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిసి అభినందనలు తెలియజేశారు.

పద్మశాలి శంఖారావం సభకు తరలివెళ్లిన నేతలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన భలో హైదరా బాద్ పద్మశాలి శంఖారావం సభకు గాంధీనగర్ నుంచి ఆదివారం పెద్దసంఖ్యలో పద్మశాలి కులస్తులు, నాయ కులు తరలివెళ్లారు. అశోక్‌నగర్‌లోని స్వాతంత్ర్య సమర యోధుడు ఆచార్య కొండాలక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద ముషీరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల

బిఆర్ఎస్‌లో చేరికల సందర్భంగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మద్దతు ఐక్యతను చాటుతున్న దృశ్యం

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్న సందర్భంగ మంత్రి మల్లారెడ్డి పర్యటించారు. తుర్కపల్లి గ్రామ మాజీ సర్పంచు నీరుడి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో మంత్రి సమక్షంలో చేరారు. అదే విధంగ కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు గజాల గణేశ్, బండి రాజేశ్వర్, గొల్ల వెంకటేశ్‌యాదవ్, మధుయాదవ్, భిక్షపతియాదవ్, మల్లేశ్‌గౌడ్, నరేందర్‌ముదిరాజ్, పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. వివిధ కులసంఘాల వారు మంత్రి మల్లారెడ్డికి మద్దతు పలికారు. గజమాలతో బిఆర్ఎస్ నాయకులు మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లోనూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఖాళీ అవుతున్నట్లు, బిఆర్ఎస్‌లో ప్రతి రోజు పలువురు నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారన్నారు. తుర్కపల్లి గ్రామంలోనూ కాంగ్రెస్, బిజెపి నాయకులు పలువురు బిఆర్ఎస్‌లో చేరటంతో గులాబి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో, నియో జకవర్గంలో అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి పలువురు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీకోఆప్షన్ సభ్యులు జహీర్, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, తుర్కపల్లి గ్రామ ఉపసర్పంచు యూసుఫ్‌బాబు, బిఆర్ఎస్ నాయకులు డి.ముత్యాలు, మల్లేశ్, ఫణిరాజ్, ఆర్.యాదగిరి, మహేశ్, పలువురు నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అరవింద్‌గౌడ్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ

షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేసన్ పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది.గ్రామస్థులు, పోలీస్ ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు.... షాబాద్ మండల పరిధిలోని సంకేపల్లి గూడ గ్రామానికి చెందిన అరవింద్‌గౌడ్(42), అతని కుమారుడు జ్ఞానవింద్‌గౌడ్‌లు ఆగస్టు 27వ తేదిన షాబాద్ నుండి బైక్‌పై సంకేపల్లిగూడ గ్రామానికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. ఈసంఘటనలో అరవింద్‌గౌడ్ తలకు తీవ్ర గాయం కాగా నగరంలోని సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. కుమారుడు స్వల్ప గాయాలతో తప్పించుకున్నాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అరవింద్‌గౌడ్ శనివారం రాత్రి మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ నరసింహను అదుపులోకి తీసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పలువురు ప్రముఖుల సంతాపం

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన అరవింద్‌గౌడ్ కుటుంబాన్ని పలువురు రాజకీయ ప్రముఖులు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, గ్రామ సర్పంచ్ దర్శన్ తదితరులు అరవింద్‌గౌడ్‌కు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

బీసీల అభివృద్ధికి కృషి : సురేందర్‌రెడ్డి

షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : బీసీల అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలను ఎప్పుడు అందిస్తామని ఏట్లఎర్రవల్లి గ్రామ సర్పంచ్, టీపీసీసీ కార్యదర్శి పీసరి అనిత, సురేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఏట్లఎర్రవల్లి గ్రామంలో బీసీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీసీ భవనానికి తమ సొంతంగా రూ.10లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. బీసీల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. వారు అన్ని రంగాల్లో రాణించేందుకు తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తు ఆర్థిక సహాయం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ శనివారం అదే గ్రామంలో రోడ్డు పై ఆగి ఉన్న లారీని ఢీకొని చనిపోయాడు. దీంతో విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్ ఆదివారం ఉదయం మృతిని నివాసానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మృతుని కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలుగా అండగాఉంటుందని ఆయన వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ సుదర్శన్, బుచ్చయ్య, ప్రవీన్ రాజ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను విస్మరించిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతాం

సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య

విలేకరులతో మాట్లాడుతున్న మొక్తాల వెంకటయ్య

ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్‌లకు ఒక్క స్థానం కేటాయించక పోవడం ట్టఅధికార పార్టీ ముదిరాజ్‌లను అవమానించడమేనని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 60లక్షల జనాభా కల్గిన ముదిరాజ్‌లకు టిక్కెట్ కేటాయించకుండా అవమానించిన బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఓటు బహిష్కరణ చేయాలని ఆయన తమ సామాజికవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండల కేంద్రంలో ఆదివారం స్థానిక సంఘం ప్రతినిధులతో కలిసి మొక్తాల వెంకటయ్య స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్ సామాజిక వర్గ ప్రజలు చేసిన పలు త్యాగాలు చరిత్రలో ముందుంటాయన్నారు. ముదిరాజ్‌లను ఓటు బ్యాంక్‌గా పరిగణించే పార్టీలపై ఓటు బహిష్కరణతో తిరుగుబాటు చేస్తామని ఆయన హెచ్చరించారు. ముదిరాజ్ వర్గ ప్రజలు రాజకీయంగా ఎంతో చైతన్యవంతులయ్యా రని, వారికి చట్టసభలకు పంపించి తగిన గౌరవం కల్పించాలని, అందుకు అన్ని పార్టీలు ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని మొక్తాల వెంకటయ్య డిమాండ్ చేశారు. కులవృత్తులపై ఆధారపడిన ముదిరాజ్‌లను మోసం చేయడానికి ప్రయత్నించే ఏపార్టీకైనా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన తొలి విడత జాబితాలో ముదిరాజ్‌లకు ఒక్క స్థానం కల్పించకపోవడం ఆపార్టీ అధ్యక్షుడి దొరఅహంకారానికి నిదర్శనమని, బీఆర్ఎస్ పార్టీ కపట ప్రేమలకు తల్లొగ్గకుండా ముదిరాజ్‌లు తమ సామాజిక వర్గ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

ఆమనగల్లులో యువత దరఖాస్తులను స్వీకరించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఉచిత డ్రైవింగ్ లైసెన్సు క్యాంపుకు విశేష స్పందన

-సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిపై ప్రశంసలు

ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్సు దరఖాస్తు శిబిరానికి యువత నుండి విశేష స్పందన లభించింది. 18ఏళ్ళు నిండిన పురుషులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో డ్రైవింగ్ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. యువత నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వానికి దరఖాస్తు చేయనున్నారు. అందుకు అవసరమైన ఆర్థికాన్ని ఐక్యత ఫౌండేషన్ భరించి లబ్దిదారులకు ఉచితంగా లైసెన్సులు ఇవ్వనున్నట్లు రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తు సౌకర్యాన్ని కల్పిండం పట్ల పలువురులు కొనియాడారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రేస్‌పార్టీ నాయకుడు, ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అందిస్తున్న ఉచిత సేవలు ప్రశంసనీయమని పలువురులు అభినందించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆమనగల్లు మండంలోని పలు గ్రామాలలో పర్యటించి బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్య, జిల్లా యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, అనిల్‌గౌడ్, అందేకర్ రాజశేఖర్, శ్రీరాములు, మైసయ్య, జంగయ్య, అలీమ్, దుడ్డు కృష్ణ, శ్రీధర్, జంతుక అశోక్, ఎంగలి ప్రసాద్, లక్ష్మణ్, నవీన్,రాజ్‌కుమార్, మహేశ్ తదితరులు ఉన్నారు.

నర్సిములుగౌడ్ కాంగ్రెస్‌పార్టీలో చేరిక



రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

బొంరాస్‌పేట్,సెప్టెంబర్3,ప్రభాతవార్తఃి బొంరాస్‌పేట్ మండలం సూర్యనాయక్‌తాండ గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు టీపిసీసీ అధ్యక్షులు ఎంపి రేవంత్ రెడ్డి సమక్ష్యంలో హైదారాబాద్‌లోని అయన నివాసంలో కాంగ్రేస్‌పార్టీలో చేరడం జరిగిందని మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్ తెలిపారు.కెసిఆర్ పాలనలో అయన కుటుంబంలో 5మందికి ఉద్యోగాలు వచ్చాయి తప్ప రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేవన్నారు.కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై నమ్మకంతో అయన సమక్షంలో సూర్యనాయక్‌తాండకు చెందిన 40మంది కార్యకర్తలు పార్టీలో చేరడం జరిగిందన్నారు.సిఎం రాష్ట్రంలో ప్రభుత్వ భూములను అమ్ముతుంటే కొడంగల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మేల్యే రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేషం, భీమ య్య గౌడ్, సంతోష్‌నాయక్, జనతానాయక్,రవినాయక్,మోతిలాల్, సూర్యప్రకాష్, వినోద్, బబ్లునాయక్, సురేష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

మంహతీపూర్ గ్రామానికి రాకపోకలు బంద్

-అంబులెన్స్ రావడానికి ఇబ్బంది కష్టల్లో ప్రజలు

భారీవర్షాలకు నిండుగా ప్రవాహించిన కాకరవాణి వాగు రాకపోకలకు ఇబ్బందులు

బొంరాస్‌పేట్,సెప్టెంబర్3,ప్రభాతవార్తఃి బొంరాస్‌పేట్ మండలం వ్యాప్తంగా శనివారం రాత్రి నుండి కురిసిన భారీవర్షంతో వాగులు నిండుగా ప్రవాహించడంతో కాకరవాణి వాగుతో పాటుగా,పలుగ్రామాల్లోని వాగులు,చెరువుల అలుగులు నిండుగా పార డంతో ప్రజల రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఏర్పాడ్డాయి.మహంతీపూర్ గ్రామా నికి సమీపంలో ప్రవాహిస్తున్న కాకరవాణి వాగు వరదతో గ్రామం నుండి మండల కేంద్రంకు రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి.గ్రామప్రజలకు అత్యవసర సమయంలో ప్రాణాపాయస్థితిలో అంబులెన్స్ రావడానికి ఇబ్బందిగా ఉందని, కాకర వాణి వాగుపై బ్రిడ్జి నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ తమ సమస్యను పలు మార్లు వికారాబాద్ జిల్లా,మండల అధికారులకు,ప్రజాప్రతి నిధులకు వినతిపత్రాలను అందించిన నేటికి తమ సమస్య పరిష్కరం కాలేదని గ్రామసర్పంచ్ మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం ఫంక్షన్ హాల్లో జరుగుతున్న బాల్య వివాహాన్ని సంబంధిత అధికారులు అడ్డుకుని నిలిపివేశారు. 17 ఏండ్ల మైనర్ బాలికకు బాల్య వివాహం జరుగుతుందని చైల్డ్ హెల్ప్‌లైన్ ఇన్‌చార్జి సంతోష ద్వారా ఆదివారం సమాచారం రాగా ఆమె ఆధ్వర్యంలో ఆమెతో పాటు షీ టీం ఇన్‌చార్జి అయిన ఏఎస్ఐ సంపత్‌కుమార్, శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సత్యనారాయణ అక్కడికి వెళ్లి విచారణ జరిపి మైనర్ బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ బాల్య వివాహం నిలిపివేసి మేజర్ అయిన తర్వాత పెళ్లి చేయమని సూచించారు.

నూతన కమిటీ సభ్యులకు నియామకపు పత్రాలను అందజేస్తున్న తాలుక నాయకులు

మాదాసి కురువ గ్రామ కమిటీ ఎన్నిక

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 3,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో ఆదివారం మాదాసి కురువ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పెద్ద కురువ అంజయ్య, ఉపాధ్యక్షుడిగా బైరంపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా సుండు మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా సంగెం బీరయ్య, కోశాధికారిగా పులిమామిడి గణేష్, గౌవర అధ్యక్షులుగా పెద్ద కురువ కృష్ణయ్య, పెద్ద కురువ గోపాల్, బైరంపల్లి లక్ష్మయ్య, అంజయ్య, రాములులతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం తాలుక అధ్యక్షుడు విఠలయ్య, జిల్లా కన్వీనర్ ఎమ్మె సత్యయ్య, అంజనేయులు, బీరప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అంతర్గత మురుగు కాలువ పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ, సర్పంచ్‌లు

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 03,(ప్రభాతవార్త): ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటీసీ బంగారు స్వరూప అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట గ్రామంలో సర్పంచ్ బాలమణితో కలిసి అంతర్గత మురుగు కాలువ పనులను ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులందరు ఐక్యంగా ఉండి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుచుకోవాలని ఆమె పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, గోపాల్, బుచ్చయ్య, బాల్‌రాజు. కృష్ణయ్య, సత్యయ్య, హన్మంతు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన కంటి వైద్య శిబిరం

కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ బాల్‌రాజు

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 03,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. షాద్‌నగర్ వెనిషియా కంటి ధవాఖన వారి సహాకారంతో గ్రామంలో ఉచిట కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాపోలు బాల్‌రాజు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు.గ్రామానికి చెందిన 74మందికి కంటి పరీక్షలు చేసినటున ఆయన తెలిపారు. అవసరమున్న వారికి ఈ నెల 10వ తేది నుంచి 20వ తేది వరకు తక్కువ ఖర్చుతో అపరేషన్లు చేయనున్నట్లు ఆసుపత్రి డాక్టర్‌లు సంతోష్, స్వాతిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యప్రమోద్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణానికి చెందిన వ్యాపారవేత్త బికుమాండ్ల జంగయ్యగుప్త వృద్యాప్యంతో కన్నుమూశాడు. ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జంగయ్య కుమారులు లయన్ బికుమాండ్ల యాదయ్యగుప్త, బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, కుటుంబసభ్యులు తిరుపతయ్యగుప్తలను పరామర్శించారు. వ్యాపార రంగంలో బికుమాండ్ల జంగయ్య ఎంతో ఖ్యాతి సంపాధించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, ఉప్పల రాములుయాదవ్ తదితరులు ఉన్నారు.

అమ్మాయి చదువుకు ఆర్థిక సహాయం

రూ.15వేలు అందించిన కమ్మ మహిళా సేవా సమితి

షాద్‌నగర్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఓ అమ్మాయి చదువుకు షాద్‌నగర్ కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు ఆదివారం రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వ్యాపారం నిర్వహించుకునే పట్టణానికి చెందిన శివకుమార్ తన కుమారై చదువుకు ఫీజులు కట్టలేని స్థితిలో ఉండటాన్ని తెలుసుకున్న కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు ఇందిరాదేవి పాతూరి, శ్రీదేవి మందవ, శివకుమారి మలినేని, అరుణ పాతూరి, మంగాదేవి పినపాక తదితరులు కలిసి అమ్మాయి చదువు కోసం తమ వంతుగా 15వేల ఆర్థిక సహాయం అందజేసి తమ మంచి మనస్సును చాటుకున్నారు. అమ్మాయిని ఏదో రకంగా చదివించి ఉన్నతమైనా స్థానంలో నిలపాలని తాపత్రాయం పడుతున్న ఆ తండ్రి వీరు అందించిన ఆర్థిక సహాయం కొంత ఆసరా అవుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవ్వుల రమాదేవి, పొల్లకి పావని, కొంచగంటి స్రవంతి, వాణి మకినేని, విజయ ఎడ్ల, బోలినేని శ్రీదేవి, లత నువ్వుల, ఉదయ పాతూరి తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిగూడలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

మొయినాబాద్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, టీపీసీసీ రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్ అన్నారు, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, ఆయన పిలుపు నిచ్చారు, ఆదివారం మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, నూతన కమీటిని ఏర్పాటు చేశారు, గ్రామ నూతన అధ్యక్షుడు ఎర్ర విజయ్ రాజ్‌ను ఏకగ్రీవంగా తీర్మాణించారు, ఆనంతరం పూర్తి స్థాయి కమిటిని ఏర్పాటుచేసి, ఆనంతరం జెండాను ఆవిష్కరించి, నూతనంగా పార్టీ కార్యాలయన్ని, శాబాద్ దర్శన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు, అటు తరువాత నూతనంగా ఎన్నికయిన వారికి నియామక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరయిన శాబాద్ దర్శన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని అన్నారు, ప్రతి ఒక్కరు గ్రామా స్థాయిలో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, ఏ గ్రామానికి ఆ గ్రామం పట్టిషంగా పార్టీ, నిర్మాణాన్ని, కార్యకర్తలను తయారు చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ, పునాదులు నిర్మాణమయితాయన్నారు, గ్రామ స్థాయిలో పార్టీకి బలం ఏర్పడితే గెలుపు మనదే అవుతుందన్నారు, ప్రస్తుతం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా వెతిరేక విధానాలు, ప్రజా సంక్షేమంలేని పథకాలు, మనం ఆయుదం లా మార్చుకోవాలన్నారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతులకు పెట్టుబడి సహాయాన్ని ఇస్తు, రైతులు పంటకు వేసే ఎరువుల్లో ధరలు పెంచి, లాభం గడిస్తున్నాడని, పూర్తిగా ఇప్పటికి రైతు రుణమాఫి జరగలేదన్నారు, ప్రజా పాలన అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్, విఫలమయ్యారన్నారు, ఆనంతరం కొత్త కమిటికి సన్మాణించారు, ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మెన్ చెంద్రారెడ్డి, జిల్లా ఎంపీటీసిల ఫోరమ్, పట్నం రాంరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు నారయాణపురం మహేందర్ ముదిరాజ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,జంగారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, బోక్క వెంకట్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మర్రి రవిందర్ రెడ్డి, జంగయ్య, అనంతరెడ్డి, మహేందర్ రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, రాజు గౌడ్, బంటు సంజీవ, సుధాకర్, ఎర్ర విజయ్‌రాజ్, సుకుమార్, శ్రీకాంత్ రెడ్డి, సంతపూరం శ్రీనివాస్, ఎస్, రవి, ఎస్, ఆశోక్, మహేందర్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు,

మృతుడి కుటుంబానికి చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కొత్తూర్, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త :

గత మంగళవారం కరెంట్ షాక్‌గురై ఉస్మానియాలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందిన పవన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ చొరవతో ఆర్థికసహాయం అందింది. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో భవాని నగర్‌లో బాలరాజు అనే వ్యక్తి ఇంటిపై ఎక్కి ప్లంబర్ పని చేస్తుండగా పవన్ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అతని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే శరీరం 55శాతం కాలిపోవడంతో అతడు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ చొరవ తీసుకుని రూ.2.5 లక్షల సహాయం అందేలా ఇంటి యజమానిని ఒప్పించారు. అంతేకాకుండా అంత్యక్రియల కోసం మరో రూ.20వేలు ఇప్పించారు. అలాగే విద్యుత్ శాఖ నుంచి పరిహారం వచ్చేలా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో మాట్లాడి కృషి చేస్తానని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

దౌల్తాబాద్, సెప్టెంబరు 3 (ప్రభాత వార్త)ఃి మండల పరిధిలోని తిర్మాలాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజర య్యారు. అదే విధంగా తిర్మాలాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించి, సమస్యలపై ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. నాగసార్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ వడ్డెర సంక్షేమ సంఘం ఎన్నిక

నియామకపత్రం అందజేస్తున్న మండల వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ బాలాజీనగర్, కొ

2కే రన్ ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ నాయకులు చంటి రాహుల్ కిరణ్

సేఫ్ డ్రైవ్.. సేవ్ లైవ్ పేరుతో మునిపల్లిలో 2కే రన్

మునిపల్లి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: సేఫ్ డ్రైవ్, సేవ్ లైఫ్ పేరుతో మండలంలోని గొర్రెగట్టు చౌరస్తా నుంచి బుదేరా వరకు దోస్తానా ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కే రన్‌ను ఢిక్కి సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ నేత చంటి రాహుల్‌కిరణ్, సంగారెడ్డి డిఎస్పి ఇ.రమేష్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్ కిరణ్ మాట్లాడుతూ వాహనాలను తోలేటప్పుడు యువకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. 2కే రన్ నిర్వహణకు సహకరించిన మునిపల్లి పోలీసులకు, దోస్తానా టీం నిర్వాహకులు ప్రదీప్, పవన్ ఆఫ్సాన్, అక్బర్‌లను రాహుల్ కిరణ్ అభినందించారు. చిరుజల్లులు కురుస్తున్నా లింగంపల్లి, సింగూరు, న్యాల్‌కల్ గురుకుల పాఠశాలల అథ్లెట్స్‌లు పాల్గొన్నారు. 2కె రన్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, న్యాయవాది కార్తీక్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఆనంద్‌రావు, నాయకులు అరుణ్, సోషల్‌మీడియా కార్యదర్శి అఫ్సర్ మియా, హోప్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్, భానుతేజ, యంఎస్ ఫౌండర్ డాక్టర్ సుల్తాన్, హీజీ పాషా, ఇమ్రాన్, బెలూరు సురేష్, సంచుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానం అందుకుంటున్న ఉత్తమ ఉపాధ్యాయులు

జహీరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలోని అంశాలనే కాకుండా లోకజ్ఞానాన్ని విద్యార్థులు అవర్చుకునేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని శ్రామికవిజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ కె.శివబాబు అన్నారు. ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్‌జిఓకాలనీలోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయులను(నియోజకవర్గంలోని ఆయా మండలాల ఉపాధ్యాయులు) శాలువాతో సత్కరించి జ్ఞాపికను,పూలమొక్కను, పుస్తకాలను, సర్టిఫికెట్లను అందించి సన్మానించారు. సన్మానం అందుకున్న ఉపాధ్యాయుల్లో జ్యోతిర్మయి, కెఎస్.జమీల్, ఎ.చంద్రశేఖర్,ఎం.రాబర్ట్‌లింకన్, ఎం.రామచంద్రయ్య, కులకర్ణి నాగేశ్వరరావు, జోయల్ ఇమాన్యుయేల్ ఎస్.విజయలక్ష్మి, ఆర్.నారాయణరెడ్డి శాహీన్‌ఉన్నిసా, కర్ణం తులసి, ఎం.సువర్ణ, రంగా రమాదేవి, కోస్గి లక్ష్మి, షేక్ కాలేషా వలి, సయ్యద్ రఫీఫ్, బి.కిషోర్‌బాబు, ఎండి.యూసుఫ్, గౌతమ్‌కుమార్, బి.కృష్ణవంశీ, ఎస్.క్రాంతికుమార్, సంజీవ్‌కుమార్, జహీర్ రాజు, వి.గౌతమ్, ఎం.వెంకటయ్య, ఎం.సరోజన, ఎస్తేర్ రాణిలు ఉన్నారు. కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ డాక్టర్ ఎ విజయలక్ష్మి, మేనేజింగ్ ట్రస్టీ బి చాంచందర్, కోశాధికారి యస్ మహిపాల్, ఆర్‌గనైజింగ్ కమిటి సభ్యులు వెంకటేశం, అశోక్ సిరిసి, పూలమ్మ, శ్వేత, నర్సింలు, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట : ఎమ్మెల్యే

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మల్లికార్జునహిల్స్, బ్యాంక్‌కాలనీ, వందనపురి కాలనీల్లో 1 కోటి 20 లక్షల రూపాయల సొంత నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతోపాటు జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇటీవల పటాన్‌చెరు బహిరంగ సభలో ప్రకటించిన రూ. 25 కోట్ల సంబంధించి ప్రొసీడింగ్స్ మంజూరయ్యాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సొంత నిధులతో సంత్ శ్రీ సేవాలాల్, భవానీ మాత దేవాలయాలు..

అమీన్‌పూర్, సెప్టెంబర్ 3ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో గోశాల ఎదురుగా నిర్మించ తలపెట్టిన సంత్ శ్రీసేవాల్ మహారాజ్, భవాని మాత దేవాలయాల నిర్మాణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బంజారాల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నరసింహ గౌడ్, తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం అధ్యక్షులు రాథోడ్, గౌరవ అధ్యక్షులు మోహన్‌సింగ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయులు, కార్యకర్తలు, బంజారా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

-నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు

వెల్దుర్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల పరిధిలోని హస్తాల్‌పూర్, మాసాయిపేట, వెల్దుర్తిలతోపాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు ఓటర్ల నమోదు కోసం ఏర్పాటు చేసిన బీఎల్‌వోల కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు, సవరణలు, మార్పులు చేర్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి వాటిని బీఎల్‌వోల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఫారం-6, 7, 8 లలో పూర్తి వివరాలను నింపి బీఎల్‌వోలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ తులసీరామ్, ఆర్ఐ జయభారత్‌రెడ్డి, బీఎల్‌వోలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బీఎల్‌వో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

ఘనంగా శ్రీఆంజనేయస్వామి ధ్వజస్థంభ ప్రతిష్టాపనోత్స వేడుకలు

కౌడిపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: మండ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలోగల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఫసల్‌వాది శ్రీసరస్వతీ పీఠాధిపతి శ్రీమహేశ్వరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో రుత్వికుల వేద మంత్రాల నడుమ ఆదివారం నవ గ్రహాలు, ధ్వజస్థంభ ప్రతిష్టాపనోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, పఠాన్‌చెరువు నియోజకవర్గం చిట్కుల్ గ్రామ సర్పంచ్, ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రూ.50వేల అందజేసిన నీలం మధు ముదిరాజ్‌ను ఆలయ కమిటీ సభ్యులు గజమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహాయం

ఆంజనేయస్వామి ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్టాప నోత్సవంలో పూజలు నిర్వహించిన మధుముదిరాజ్

అందించినానని, రేపు జరగబోయే ఎన్నికల్లో బిసి బిడ్డలను ఆదరించాలన్నారు. నీలం మధు గ్రామానికి విచ్చేస్తున్నట్లు తెలియగానే మండలం లోని ముదిరాజ్ యువత పెద్దఎత్తున ఆలయం పరిసరాలకు విచ్చేసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండ్ర శోభ నర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్ బోయిన వీరయ్య, ఆలయ కమిటీ సభ్యులు రాయగిరి, నాగరాజు, ప్రభు గుప్తా, భూమి విరాళ దాత కుటుంబీకులు, సోమక్కపేట గ్రామ సర్పంచ్ బెస్త లక్ష్మణ్, జిల్లా ఆర్యవైశ్ సంఘ నాయకులు కౌత శ్రీనివాస్‌గుప్తా, జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు మటూరి శాకయ్య ముదిరాజ్, రామాంజనేయులు, పాంశేఖర్, రాయగిరి, చిన్న బెంది వీరాగౌడు, ఎంపిటీసిల ఫోరమ్ అధ్యక్షులు గుంజరి ప్రవీన్‌కుమార్, ఉమ్మడి మండలాలకు చెందన ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఆయా గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్

నర్సాపూర్ టికెట్ పొందే అర్హత మదన్‌రెడ్డికే ఉంది

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్

కొల్చారం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ టికెట్ పొందే అర్హత నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డికే ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త అన్నారు. ఆదివారం కొల్చారంలోని జైన దేవాలయంలో గౌరీశంకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీశంకర్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసిన నేత మదన్‌రెడ్డి అని అన్నారు. బీఆర్ఎస్ టికెట్ పొందే అర్హత ఒక్క మదన్‌రెడ్డికి తప్ప మరెవరికీ లేదన్నారు. ఏ ఆపద వచ్చినా పెద్దదిక్కుగా ఉన్నాడన్న మనోధైర్యంతో ఇన్ని రోజులు బీఆర్ఎస్ నేతలు ఉన్నారని, భవిష్యత్తులోనూ మా నేత మదన్‌రెడ్డే అన్నారు. సిఎం కేసీఆర్‌పై విశ్వాసం ఉందని, మదన్‌రెడ్డికి టికెట్ వస్తుందన్నారు. ఒక వేళ మదన్‌రెడ్డికి టికెట్ కేటాయించకపోతే బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, ఏడుపాయల డైరెక్టర్ కొమ్ముల యాదాగౌడ్, వైస్ ఎంపిపీ అల్లు మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోవదర్ధన్‌రెడ్డి, కాశీ, రవీందర్, రవితేజారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సోమ నర్సింలు, గజిని వెంకట్‌గౌడ్, ఆంజనేయులు, గౌరీశంకర్, ప్రశాంత్, సంతోషిరావు, గోవర్ధన్‌రెడ్డి, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై కళాబృందం అవగాహన ప్రదర్శన

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసు కళాబృందం

పుల్కల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: సైబర్ నేరాలపై కళాబృందం సభ్యులు శనివారం రాత్రికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పి యం రమణకుమార్ ఆదేశాల మేరకు సంగారెడ్డి డిఎస్పి రమేష్ సూచనల మేరకు స్ఐ ఏ నాగరాజు, ఎఎస్ఐ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. టిఎస్ ఎస్‌డబ్లు రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు పోలీసు కళాబృందం బాధ్యులు నేరాలను అరికట్టే చట్టరూప చర్యలు, ఫోక్సో యాక్ట్, ఆన్‌లైన్ మోసాలు, సైబర్‌నేరాలు, రోడ్డు నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మోసాలకు గురైనచో 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడ నమ్మకాలు, బాల్య వివాహాల జోలికి పోకూడదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ జి ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఓటరు నమోదును పరిశీలించిన తహసీల్దార్

పుల్కల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఇంటి వద్ద కొనసాగుతున్న నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన అందరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

గొర్రెలను అందచేసిన ఎమ్మెల్యే

గొల్లకుర్మలకు గొర్రెలను వంపిణి చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

పుల్కల్, సెప్టెంబరు 3,ప్రభాతవార్త: మండలంలోని కోడూరులో ఆదివారం ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో, అమలుచేస్తున్న పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. గ్రామానికి చెందిన గొల్లకుర్మలకు రెండవ విడత కింద 12 గొర్రె యూనిట్లను లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి, విజయకుమార్, లబ్దిదారులు పాల్గొన్నారు.

శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు

నర్సాపూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో నిజ శ్రావణమాసం శనివారం పురస్కరించుకుని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, సత్యనారాయణవ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను పూజారి రాధాకృష్ణశర్మ, శివ, రాజు ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాభిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలతో పాటు సత్యనారాయణ వ్రతాలను చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండెశివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, గ్రామ పెద్దలు భిక్షపతి గౌడ్, పత్రాల ప్రభుగౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు చేస్తున్న దృశ్యం

తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇఓ యాత్నాలు సాగవు

ఏడుపాయల పాలక మండలి చైర్మన్ బాలగౌడ్

మాట్లాడుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయ కమిటీ చైర్మన్

పాపన్నపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ ఇఓ సార శ్రీనివాస్ తన తప్పును కప్పి పుచ్చుకునేందుకు మెదక్ ఎమ్మెల్యే భర్త దేవేందర్‌రెడ్డి పేరును వాడుకోవాలన్న యత్నాలు సాగవని, తప్పుచేసినవారికి శిక్ష తప్పదని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఆలయ పరిసరాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాలగౌడ్ మాట్లాడుతూ ఏడుపాయల అభివృద్ధికి కృషి చేస్తున్న పద్మా దేవేందర్‌రెడ్డిని ఆలయ అధికారులు తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు వారి పేరును వాడుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏడుపాయల అభివృద్ధితో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు తగు సౌకర్యాలు కల్పించినట్లు గుర్తు చేశారు. ఆలయ ఇఓ శ్రీనివాస్ దేవేందర్‌రెడ్డి పేరును ప్రస్తావించడంతో రాజకీయ కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు వెంకటేశం, పెంటయ్య, సాయిలు, చక్రపాణి, మానెమ్మ తదితరులు ఉన్నారు.

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న డిసిసిబి చైర్మన్

కేతకి ఆలయాన్ని దర్శించుకుంటున్న శివకుమార్ కుటుంబ సభ్యులు

ఝరాసంగం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. శివకుమార్‌ను ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, బోడగామ హన్మన్న పాటిల్, కప్పానగర్ నర్సింలు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆలయంలో మహారాష్ట్ర అమరావతి జిల్లా దర్యపుర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఓం శంకర్ పాటిల్ ఆదివారం ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు బసయ్యస్వామి, వీరసంగయ్య స్వామి, సంగమేశ్వర్, ఆలయసిబ్బంద పాల్గొన్నారు. అయితే మహారాష్ట్ర హోమద్పుర్ గ్రామం నుంచి పాదయత్రగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

శంఖారావానికి తరలివెళ్లిన పద్మశాలీలు

పద్మశాలి శంఖారావానికి తరలుతున్న పద్మశాలీలు

జహీరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన పద్మశాలి శంఖారావానికి జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పద్మశాలీలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఆఖిల భారత పద్మశాలి డాక్టర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పద్మశాలీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో పద్మశాలీలు అత్యధికంగా ఉన్నారని, రాజకీయ వాటాలను మాత్రం పూర్తిగా అణిచివేతకు గురవుతున్నామని విచారం వ్యక్తం చేశారు. ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులుగా పద్మశాలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చంద్రశేఖర్ రాములు నేత, యూత్ అధ్యక్షులు దండే విఠల్, గడ్డం రాజేష్, జగదీశ్వర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేస్తా

-మామిడి కృష్ణ

గజ్వేల్, సెప్టెంబర్ 3(ప్రభాతవార్త): అధిష్టానం ఆదేశిస్తే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తానని మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకుడు మామిడి కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో 2004 నుండి 2005 వరకు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల టిఆర్ఎస్వి అధ్యక్షునిగా, 2005 నుండి 2008 వరకు ఉమ్మడి మెదక్ జిల్లా టిఆర్ఎస్వి ఉపాధ్యాయ ఉపాధ్యక్షునిగా పనిచేశానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాస్తారోకోలు, వంటావార్పు లాంటి కార్యక్రమాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలనుండి విజయవంతం చేసినట్లు తెలిపారు. ఏ పదవి ఆశించకుండా రాష్ట్ర సాధనకు తనవంతు కృషి చేశానని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చాక కూడా ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ విజయవంతం చేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో గజ్వేల్ నుండి పోటీ చేయనున్న సిఎం కెసిఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ములుగు, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):

ములుగు మండల పరిధిలోని బహిలంపూర్ గ్రామానికి చెందిన దయ్యపు రామస్వామి అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దుంబాల లింగారెడ్డి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్ కనకయ్య, నాయకులు రాంరెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు కుమార్, వార్డు సభ్యులు మల్లేష్, యువజన నాయకులు పంజాల భాస్కర్‌గౌడ్, కృష్ణారెడ్డి, బాల్‌నర్సు, రమేష్‌లు ఉన్నారు.

గిర్మపూర్‌లో హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న బిజెపి నాయకులు

గిర్మపూర్‌లో బిజెపి నాయకులు పూజలు

కొండాపూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోది పిలుపు మేరకు బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల సాయికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నేనుపుట్టిన నేల-నను కన్న దేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గిర్మపూర్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మట్టిని సేకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే హాజరై మాట్లాడుతూ ఢిల్లీలో అమర వీరుల సంస్మరణార్థం అమృత వాటిక నిర్మించనున్నారని, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పిడికెటు మట్టి, బియ్యం తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్‌రెడ్డి, జిల్లా ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి ల్లయ్య, మేరీ మాతి, మేరీ దేశ్ కో-ఆర్డినేటర్ గొల్ల మల్లేశం, జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు సందీప్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌గౌడ్, ప్రశాంత్, గిరిజన మోర్చ అధ్యక్షులు నరేష్, గీర్మిపూర్ శక్తి కేంద్ర ఇంచార్జి, మండల ఉపాధ్యక్షులు వీర ప్రతాప్, బిజెవైఎం అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జి బుచ్చయ్య, గిర్మపూర్ బైత్ అధ్యక్షులు గోవర్ధన్, నాయకులు శివన్న, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో యజ్ఞ పూజలు

మనూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: గ్రామం సుభిక్షంగా ఉండాలనే సదుద్దేశంతో ప్రతినెల మొదటి ఆదివారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గ్రామ దంపతులచే యజ్ఞహోమాల పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మైకోడ్ గ్రామ సర్పంచ్ అనితసుధాకర్ పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత సుధాకర్ దంపతులు పాల్గొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, నాయకులు గాండ్ల చంద్రకాంత్, రేవన్న, సంగమేశ్వర్, భీమన్న, శివరాజ్, రమేష్, నారాయణ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చతుర్థి పూజలు అందుకున్న వరసిద్ధివినాయకుడు

న్యాల్‌కల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: పవిత్ర శ్రావణ మాసం సంకష్ట హర చతుర్థిపర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని హద్నూర్ గ్రామంలోని స్వయంభూవు శ్రీవరసిద్ధివినాయక ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వయంభూవు విగ్రహానికి చందన లేపనం చేసి రంగురంగు పూలు, గరకతో అందంగా అలంకరించి అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా గ్రామ భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న హద్నూర్, మల్కన్‌పాడ్, రుక్మాపూర్, న్యామతాబాద్, గుంజోటి, రాంతీర్థం తదితర గ్రామాలు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఆలయ కమిటి ఏర్పాటు చేసిన అన్న